


జై గురుదేవ్

ఆనంద ఋషి ఫౌండేషన్

సహజ ఆనంద యోగ

# గురువాణి



సేకరణ : విజయానంద్ జి

❖ జీవితంలో ఎదురయ్యే ప్రతి పరిస్థితిని **దైవ ప్రసాదం** గా స్వీకరించు.

**ఆధ్యాత్మికం** అంటే ఇదే.

❖ జగత్తులో నాస్తికుడు ఉండడం కాదు,

జగత్తే నాస్తి...మిధ్య. అసలు జగత్తే లేదు.

❖ ' ఒకటి ' లో (అద్వైతం) ఉంటే **ప్రశ్న** ఉండదు.

'ఒకటి' ని దాటితే **సమాధానం** ఉండదు.

❖ బయట చూపుకు అందని వాడు,

లోచూపుకు (ధ్యానం) అందేవాడు **దేవుడు** .

❖ ధ్యానం అనగా ఆలోచన రాహిత్యం తో పాటు.,

' **నేను' రాహిత్యం** కూడా కావాలి.

❖ **జ్ఞానం** కలిగాక అవగాహన దృక్పథంలో మార్పు కలుగుతుంది

మరియు అంతకుముందున్న ' **పరుగు** ' ఉండదు.

❖ భక్తి అనేది **జోలపాట**;

జ్ఞానం అనేది **మేలుకొలుపు** పాట.